క్లుప్తంగా

కబడ్డీ విజేత పాములపాడు



కబడ్డీ విజేత జట్టుతో ఫిజికల్ డైరెక్టర్లు

పాములపాడు: నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల్లో అండర్ 14 విభాగంలో పాముల పాడు మండల జట్టు విజేతగా నిలిచిందని మండల కో ఆర్డినేటర్ పీడీ రాజశేఖర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు నియోజక వర్గ స్థాయిలో అన్ని మండలాల నుంచి జట్లు పాల్గొన్నాయన్నారు. తుది పోరులో కొత్త పల్లి, పాములపాడు జట్ల మధ్య హోరా హోరీగా సాగిన పోరులో పాములపాడు విజేతగా నిలిచి జిల్లా పోటీలకు ఎంపికైనట్లు వివరించారు.

అలరించిన భజన



భజన కార్యక్రమంలో భక్తి గీతాలను ఆలపిస్తున్న కళాకారులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహి స్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళావేదికపై మన్యం జిల్లా పార్వతీపు రానికి చెందిన సత్యనారాయణ భజన బృందం వారి భజన అలరించింది. జయ జయ శుభ కరా, నమో భూతనాథా, శివనామమే నా గానము, శ్రీశైలంలో వెలసిన మల్లన్న, ఎవరికి ఎవరయ్యా ఈశ్వరా, ఎక్కడ చూచినా నీవే మల్లన్న, జననీ శివకామిని, శ్రీగౌరీ శ్రీగౌరియే తదితర భక్తి గీతాలను కె.షణ్ముఖరావు, వై.వెం కటరావు, పి.తారకేశ్వరరావు, మధు, రామకృ ష్ణ, శంకరరావు, కోటేశ్వరరావు, మధుసూదన్ రావు, తిరుమలరావు, హరికృష్ణ, దినేష్‌కు మార్, చిన్నారావు, వనజాక్షి, భార్గవ, సింహా చలం ఆలపించారు.

మల్లన్నకు సహస్ర దీపార్చన సేవ

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలమహాక్షేత్రంలో భ్రమ రాంబా మల్లికార్జునస్వామి వార్లకు సోమ వారం దేవస్థానం సహస్రదీపార్చన సేవ నిర్వ హించింది. ముందుగా ఆలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్స వమూర్తులకు అర్చకులు వేదమంత్రోచ్చరణ లతో సహస్రదీపార్చన పూజలు జరిపించారు. వెయ్యి దీపాలను వెలిగించి, ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. అనం తరం స్వామిఅమ్మవార్లను వెండిరథంపై ఆశీను లను చేసి ఆలయ ప్రదక్షిణ నిర్వహించారు.

నందీశ్వరస్వామికి పరోక్ష సేవ

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలోని స్వామి అమ్మవార్ల ఆలయప్రాంగణంలోని శనగన బస వన్నగా పేరుపొందిన నందీశ్వరునికి అర్చకులు విశేషపూజలను నిర్వహించారు. సోమవారం 24 మంది భక్తులు పరోక్షసేవగా నందీశ్వరస్వామికి విశేషపూజను జరిపించుకున్నారు. నందీశ్వరు నికి పంచామృతాలతో అభిషేకాది అర్చనలను నిర్వహించారు. ఆరంభ పూజలలో భాగంగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. అనంతరం కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేం దుకు గణపతి పూజ చేశారు. తరువాత నం దీశ్వర స్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతో, ఫలోదకాలతో అలాగే మల్లికాగుండంలోని శుద్ధ జలంతో అభిషేకం నిర్వహించారు. నూతన వస్త్ర సమర్పణ విశేషార్చనలను, నానపెట్టిన శనగ లను, క్షేత్రపాలకునికి ప్రత్యేక నైవేద్యాన్ని సమరి ్పంచి కర్పూరనీరాజనాలు అర్పించారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం



చెక్కు అందజేస్తున్న మండల సమాఖ్య సభ్యులు

మిడుతూరు: విజయవాడ వరద బాధితుల సహాయార్థం మండల సమాఖ్య నుంచి రూ.1,67,860 చెక్‌ను జిల్లా సమాఖ్యకు ట్రాన్స్ ఫర్ చేసినట్లు ఏపీఎం సుబ్బయ్య సోమవారం తెలిపారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు శామలమ్మ, సెక్రటరీ శివమ్మ, కోశాధికారి రవణమ్మ, అకౌంటెంట్ తేజస్విని పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ కేశవ

కొత్తపల్లి: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఎస్‌ఐ కేశవ సూచిం చారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మత్తుపదా ర్థులు, నేరాలు, బాల్య వివాహాలపై అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. లోన్ యాప్‌లు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబం ధనలు, హెల్మెట్ ప్రాముఖ్యత, గుడ్ టచ్, బాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హుండీల దొంగ దొరికాడు

- రూ. 24వేలు నగదు, జత వెండి గొలుసులు, సిలిండర్ స్వాధీనం
- నిందితుడిపై రెండు హత్య కేసులు



నిందితుడి అరెస్ట్ చూపుతున్న పోలీసులు

ఆత్మకూరురూరల్: మండలంలోని పలు ఆల యాలు, మసీదుల్లో చోరీలకు పాల్పడుతూ తప్పిం చుకు తిరుగుతున్న స్థానిక గరీబ్ నగర్‌కు చెందిన మహబూబ్‌బాషాను ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వివరాలను అర్బన్ సీఐ ఓబు లేసు సోమవారం విలేకరులకు వెల్లడించారు. ఆత్మ కూరు పరిసర ప్రాంతాల్లోని ఆలయాలు, మసీదుల్లో ఇటీవల చోరీలు జరిగాయి. నిర్వాహకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేట్టారు. అనుమానంతో మహబూ బ్‌బాషాను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా చోరీలకు పాల్పడినట్లు అంగీకరిం చాడు. ఇతడు గతంలో ఆత్మకూరు, నంద్యాలలో రెండు హత్యలకు పాల్పడి, ఆ తర్వాత ఒంగోలుకు మకాం మార్చి అక్కడ చోరీలు చేస్తూ పోలీసులకు దొరికి జైలు శిక్ష కూడా అనుభవించాడు. ఇటీవల తిరిగి ఆత్మకూరుకు చేరుకుని శివాలయం, బాపనం తాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంతోపాటు మరో రెండు మసీదుల్లో చోరీకి పాల్పడినట్లు ఒప్పు కోవడంతో అరెస్ట్ చేసి, అతడి నుంచి రూ.24 వేల నగదు, జత వెండి గొలుసులు, గ్యాస్ సిలిండర్ స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. సమావేశం లో ఎస్‌ఐ నారాయణ పాల్గొన్నారు.

ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తాం

కొత్తపల్లి: గ్రామాల్లోని ప్రతి సమస్యకూ పరి ష్కారం చూపుతామని తహసీల్దార్ ఉమారాణి అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజాస మస్యల పరిష్కార వేదిక కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి కొలతలు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు అందా యని, వీటిని వీలైనంత త్వరగా పరిష్కరి స్తామని తెలిపారు.

పూర్వ విద్యార్థుల చేయూత



బ్యాటరీలు, ఇన్వెర్టర్లు అందజేస్తున్న పూర్వపు విద్యార్థులు

వెలుగోడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1996-97 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఇన్వ ర్టర్, బ్యాటరీలను సోమవారం విరాళమిచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం హెగ్డే సత్యనారాయణ రావు, సీనియర్ ఉపాధ్యాయులు రవిశంకర్‌రావు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ షేక్ ఖాదర్ బాషా, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

'డీపాల్' విద్యార్థిని ప్రతిభ



కలెక్టర్‌తో ప్రథమ బహుమతి అందుకుంటున్న శ్రీహర్షిణిత

ఆత్మకూరురూరల్: జిల్లా స్థాయి వక్తృత్వ పోటీల్లో ఆత్మకూరు డీపాల్ హైస్కూల్ పదో తరగతి విద్యా ర్థిని శ్రీహర్షిణి ప్రథమ బహుమతి సాధించింది. ×స్వ ర్ణాంధ్ర 2047₹ అంశంపై నంద్యాలలో నిర్వ హించిన జిల్లా స్థాయి వక్తృత్వం పోటీల్లో మొదటి స్థానంలో నిలవడంతో సోమవారం కలెక్టర్ రాజకుమారి గణియా బహుమతి అందజేశారు. శ్రీహర్షిణిని ప్రిన్సిపాల్ ఫాదర్ షిన్స్, ఫాదర్ వినీత్ అభినందించారు.

బ్యాగరుల సంక్షేమానికి కృషి చేయాలి

పాములపాడు: తరతరాలుగా వెట్టి చాకిరీ చేస్తున్న ఎట్టి(బ్యాగరి) మాలల సంక్షేమానికి ప్రభుత్వం కృ షి చేయాలని రాయలసీమ శ్మశాన వాటికల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంకన్న డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక హిందూ శ్మశాన వాటిక వద్ద ఎట్టి కార్మికులతో మాట్లాడారు. శ్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణాలు, పల్లె ప్రాంతాల్లో ఎట్టి మాలలు బ్యాగరీ లుగా జీవనం సాగిస్తున్నారన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబాటుతో దుర్భర జీవితం గడు పుతున్నారన్నారు. ప్రభుత్వం వీరికి నెలకు రూ.10,000 గౌరవ వేతనం మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి లేని వారికి 2 ఎకరాల భూమి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాగరి సంఘం నాయకులు ఆవులయ్య, నాగస్వామి, ఏసన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కుటుంబానికి ఆర్థిక సాయం

కొత్తపల్లి: మండలంలోని జానాల గిరిజన గూడేనికి చెందిన బి.పెద్దలింగన్న (84) అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసు కున్న ఐటీడీఏ ప్రాజెక్ట్ మేనేజర్ కేజీ నాయక్ గూడే నికి చేరుకొని గిరిజన కుటుంబాన్ని పరామర్శిం చారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు.

ఫారం భూములను ఆక్రమిస్తే ఉపేక్షించం

జూపాడుబంగ్లా: తంగడంచ ఫారం భూములను ఆక్రమిస్తే ఉపేక్షించేదిలేదని ఫారం ఏడీఏ అరుణ లత తెలిపారు. సోమవారం జూపాడుబంగ్లాకు చెం దిన అబ్దుల్లా అనే యువకుడు జేసీబీతో ఫారం భూములను చదునుచేసి ఆక్రమించుకునేందుకు యత్నించినట్లు తెలిపారు. విషయం తెలుసుకొని వెళ్లి ఫారం భూములను ఆక్రమించుకుంటే కఠినచ ర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ జూపాడుబంగ్లాలో కేజీ రోడ్డుకు సమీ పంలో తంగడంచ ఫారం భూములున్నాయి. వీటి ల్లోకి ఎవ్వరైనా ప్రవేశించి చదునుచేసినా, ఆక్రమిం చుకొనేందుకు యత్నించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నాటు సారా స్వాధీనం

బండిఆత్మకూరు: మండల పరిధిలోని నారాయణ పురం గ్రామానికి చెందిన కోనేటి బాల ఈశ్వరమ్మ నుంచి నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ జగన్‌మోహన్ సోమవారం తెలిపారు. సారా విక్ర యిస్తుందనే సమాచారంతో సోదాలు నిర్వహించా మన్నారు. 150 లీటర్ల సారా సీజ్ చేసి, నిందితు రాలిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించా మన్నారు.

సంక్షిప్తం

విద్యార్థులు మంచి ప్రవర్తనతో మెలగాలి

శ్రీశైలంప్రాజెక్ట్: విద్యార్థులు మంచి ప్రవర్తనతో మెల గాలని సున్నిపెంట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.చంద్ర బాబు సూచించారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం లో భాగంగా సున్నిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విద్యార్థు లను ఉద్దేశించి మాట్లాడారు. చదువు, ఆటలు, సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ర్యాగింగ్, మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం. పద్మ, అధ్యాపకులు మహేశ్వరరెడ్డి, రాజన్న, బాలు, ప్రియదర్శిని, శర్మ పాల్గొన్నారు.

మత్తుపదార్థాల జోలికెళ్లొద్దు

ఆత్మకూరు: మత్తుపదార్థాల జోలికెళ్లొద్దని మండ లంలోని కురుకుంద గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వెంకటస్వామి సూచించారు. సోమవారం విద్యార్థులతో కలిసి ఆయన గ్రామస్తు లకు అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణతో పాటు చుట్టుపక్కల 100 మీటర్ల దూరంలో ఎవరూ మత్తు పదార్థాలు ఉపయోగించరాదని గ్రామస్తు లకు సూచించారు.

ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

వెలుగోడు: ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఓ పవన్ కుమార్ డీలర్లను హెచ్చరించారు. సోమవారం మండలం కేంద్రం లోని దుర్గాభవానీ ఫర్టిలైజర్స్ షాపు, శ్రీనివాస అగ్రో కెమికల్స్ దుకాణాలు తనిఖీ చేశారు. స్టాక్ వివరాలు, గోడౌన్‌లోని స్టాక్‌ను పరిశీలించారు. రైతులు అడిగిన ఎరువులను మాత్రమే ఇవ్వాలని, వేరే ఎరువులు కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

క్రీడాభారతి డివిజన్ అధ్యక్షుడిగా బిజ్జం సుబ్బారెడ్డి

ఆత్మకూరు: క్రీడాభారతి డివిజన్ అధ్యక్షుడిగా బండి ఆత్మకూరు రాఘవేంద్ర స్కూల్ కరస్పాండెంట్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి ఎన్నికయ్యారు. క్రీడా భారతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శాం తినికేతన్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో డివిజన్ అధ్యక్షుడిగా బిజ్జం సుబ్బారెడ్డిని ఎన్నుకున్నారు.

మహానందీశుడికి పల్లకోత్సవం



మహానందీశ్వరుడి దంపతుల పల్లకీసేవ

మహానంది: మహానందిలో కొలువైన గంగ, కామేశ్వ రీదేవి సహిత మహానందీశ్వరస్వామి దంపతులకు సోమవారం రాత్రి పల్లకీసేవ నిర్వహించారు. వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర అవధాని, ఆంజనేయశర్మ, హనుమంతుశర్మ, అర్చకులు శర భయ్య ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్ల ఉత్స వమూర్తులను అలంకరించి పూజలు నిర్వహిం చారు. ఆలయ ప్రాకారాల్లో పల్లకోత్సవం చేపట్టారు. ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే భాద్రపద మాసం, బహుళ త్రయోదశిని పురస్కరించుకుని ప్రదోష కాలంలో నందీశ్వరుడికి అభిషేకం నిర్వహించారు.

పిచ్చి మొక్కలు తొలగించండి



దారికి ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలు

మహానంది: మండల కేంద్రమైన ఎం.తిమ్మాపురం నుంచి జమాలయ్యదర్గా మీదుగా మహానందికి వచ్చే మార్గంలో అనేక మలుపులు ఉన్నాయి. తిమ్మా పురం, అబ్బీపురం గ్రామాల రైతులు అరటి, పసుపు పంటలను సాగు చేస్తున్నారు. రైతులు పొలాలతో పాటు మహానందికి ఈ మార్గంలోనే రాకపోకాలు సాగిస్తున్నారు. మలుపులు ఎక్కువగా ఉండటం, దారి పొడవునా పిచ్చి మొక్కలు పెరడంతో ప్రమా దాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు స్పం దించి పిచ్చి మొక్కలను తొలగించాలని ప్రయాణి కులు, రైతులు కోరుతున్నారు.

రెవెన్యూ ఉద్యోగులు బదిలీ

జూపాడుబంగ్లా: స్థానిక డీటీ చంద్రశేఖర్‌ను డోన్‌కు.. డోన్ డీటీ సత్యదీప్‌ను జూపాడుబంగ్లాకు బదిలీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఆర్‌ఐ శ్రీరంగారెడ్డిని పగిడ్యాల మండలానికి బదిలీ చేస్తూ ఆయన స్థానంలో సాయినాథ్‌రావును నియమించారు. సర్వేయర్ సహనాపర్వీన్‌ను బం డిఆత్మకూరుకు బదిలీ చేసి ఆమె స్థానంలో బనగాన పల్లె సర్వేయర్ షాద్‌మాన్‌అతీఫ్‌ను నియమించారు. కాగా జూపాడుబంగ్లాకు బదిలీపై వచ్చిన డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను డిప్యుటేషన్‌పై నంద్యాల కలెక్టర్ కార్యాలయంలో నియమిస్తూ కలె క్టర్ రాజకుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

దసరా మహోత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు జరగనున్న దసరా మహోత్సవాలకు ప్రముఖులకు దేవస్థాన అధికా రులు ఆహ్వాన పత్రికలు అందించారు. సోమవారం అమరావతిలోని దేవదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు దేవదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, శ్రీశైల దేవస్థాన ఈఓ డి.పె ద్దిరాజు ఆహ్వాన పత్రికలను అందజేసి ఉత్స వాల్లో పాల్గొనాలని కోరారు. అలాగే పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీ.జీ.భరత్‌ను పర్యవేక్ష కులు ఉమేష్ కలిసి ఆహ్వానించారు. మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్, కర్నూలు జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి జస్టిస్ కపర్ది, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తదితర ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు, లడ్డూ ప్రసాదాలను అందజేసి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



ప్రజలకు చట్టాలను వివరిస్తున్న ఎస్‌ఐ సురేష్‌బాబు

పాములపాడు: ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్‌ఐ సురేష్‌బాబు అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని రుద్రవరం ఎస్సీ కాలనీలో ప్రజలతో సమావేశమయ్యారు. ఎస్‌ఐ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్ప డితే కఠిన చర్యలు తప్పవన్నారు. మహిళల కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించారన్నారు. రాజ్యాం గం కల్పించిన రిజర్వేషన్‌లు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని వివరించారు.

వివాదాస్పద రస్తాలోకి వెళ్లొద్దు



ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన దృశ్యం

పాములపాడు: మండలంలోని జూటూరు గ్రామ పొలిమేరలో వివాదాస్పద రస్తాలో ఎవరూ రాకపో కలు సాగించరాదని తహసీల్దార్ సుభద్రమ్మ తెలి పారు. సోమవారం ఆమె మాట్లాడుతూ సర్వే నెం బరు 733/ఎ, 733/బీ, 739, 740 లలో గ్రామానికి చెందిన జగదీశ్వరరెడ్డి, పురుషోత్తమరెడ్డి, స్వామి రెడ్డి, సీతమ్మలకు సంబంధించిన భూములున్నా యన్నారు. 733 సర్వే నెంబరులోని 3 ఎకరాల పొలం శ్రీశైలం నీటి ముంపులో పోగా ఎకరా పట్టా పొలం ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ముగ్గురు రైతుల మధ్య తలెత్తిన రస్తా వివాదంపై సమీపంలో పొలాలున్న రైతులు అర్జీ ఇచ్చారన్నారు. దీంతో సమస్య పరిష్కారమయ్యే వరకు రైతులు ఈ రస్తా గుండా రాకపోకలు సాగించరాదని, ఆ ప్రాంతంలో 145 సెక్షన్ విధిస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పదవీ విరమణ తప్పనిసరి



మల్లయ్యను సన్మానిస్తున్న దృశ్యం

నందికొట్కూరు: ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పని సరి అని సబ్‌జైల్ డిప్యూటీ సూపరింటెండెం ట్ నరసింహారెడ్డి అన్నారు. సబ్‌జైల్ సూపరింటెం డెంట్ మల్లయ్య పదవీ విరమణ చేయడంతో సోమవారం అధికారులు, అధికారులు, బం ధువులు, మిత్రులు ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో ఆయా సబ్‌జైలర్స్ జనార్ధన్, గురుప్రసాద రెడ్డి, సెలవంత్, రిటైర్డు అధికారులు నాగేశ్వరరావు, దేవనాయకం తదితరులు పాల్గొన్నారు.

భూముల అనుభవదారులకు పట్టాలివ్వాలి



ఆర్డీఓ ఎం.దాసుకు వినతి పత్రం అదజేస్తున్న ఏపీ రైతు సంఘం నాయకులు

ఆత్మకూరు: పేదల అనుభవంలో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్య దర్శి ఎ.రాజశేఖర్, జిల్లా నాయకులు ఎం.వీరన్న డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీఓ ఎం.దాసును కలిసి అర్జీ ఇచ్చారు. బండిఆత్మకూరు మండలం ఈర్నపాడు గ్రామంలో సర్వేనంబర్ 542లో అనుభ వంలో ఉన్న భూముల్లో పేదలకు పట్టాలు ఇచ్చి ఆన్ లైన్ చేయాలని వారు ఆర్డీఓను కోరారు. అలాగే బం డిఆత్మకూరు, కొత్తపల్లె, ఆత్మకూరు మండలాల్లోని ప్రభుత్వ భూములను ఏళ్లుగా పేదలు అనుభవిస్తు న్నారని, వారికి పట్టాలు, పాసు పుస్తకాలు లేనం దున బ్యాంకుల్లో అప్పు ఇవ్వడం లేదని, సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదని వివరించారు. 167 హైవేలో భూములు కోల్పోతున్న నిజమైన రైతులకే పరిహారం ఇవ్వాలని విన్నవించారు. అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తానని వారికి ఆర్డీఓ హామీ ఇచ్చారు. నాయకులు సంజీవరాయుడు, సుధాకర్‌రెడ్డి, రాజు, శంకరమ్మ, లలితమ్మ పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్య తగ్గించేందుకు జాబ్ మేళా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయసూర్య

నందికొట్కూరు: నిరుద్యోగ సమస్యను తగ్గించేం దుకు ప్రభుత్వం జాబ్ మేళాను నిర్వహించిందని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంతారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.సునీత ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఆరు కంపెనీల్లో పని చేసేందుకు 198 మంది నిరుద్యోగులు జాబ్ మేళాకు హాజరు కాగా 91 మంది యు వకులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యో గులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పలు కంపెనీలతో చర్చించి ఉపాధి కల్పించేం దుకు కృషి చేస్తామన్నారు.

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. సోమవారం పట్ట ణంలోని గవర్నమెంట్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్ పోటీ లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలి గిస్తాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బానీ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మద్యంపై ఉక్కు పాదం



బాధ్యతలు స్వీకరిస్తున్న సీఐ రామాంజనేయులు

నందికొట్కూరు: నాటుసారా, బెల్ట్ షాపులపై ఉక్కు పాదం మోపు తామని ప్రొహిబిష న్, ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు అన్నారు. సోమవారం ఎక్సైజ్ కార్యాలయంలో సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నాటుసారా తయారు చేసినా, మద్యం బెల్ట్ షాపులు నిర్వహించినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణం చేపట్టాలి



గ్రంథాలయ పాత భవనం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

నందికొట్కూరు: గ్రంథాలయానికి సొంత భవనం లేక పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ నాయకులు రఘురామమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పాత గ్రంథాలయ భవనం ఎదుట నూతన భవన నిర్మాణం చేపట్టాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అద్దె భవ నంలో ప్రజలకు మౌలిక వసతులు లేక అగచాట్లు పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. పోటీ పరీ క్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని వాపోయారు. గ్రంథాలయ స్థలం కబ్జాలకు గురవుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంత వరకు సమంజ సమని ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యే జయసూ ర్యకు గ్రంథాలయ భవన నిర్మాణం చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమం లో సీపీఐ నాయకులు రజిత, సులోచన, మహానం ది, వినోద్, హుసేన్, రమేష్, నాగశేషులు, రంగ స్వామి పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఏఎస్‌డబ్ల్యూఓ అంకన్న

ఆత్మకూరు: స్థానిక బాలికల వసతిగృహంలో విద్యా ర్థినులకు సోమవారం సహాయ సాంఘిక సం క్షేమశాఖ అధికారి(ఏఎస్‌డబ్ల్యూఓ) బి.అంకన్న దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసు కోవాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. కార్యక్రమంలో హాస్టల్ అధికారి బి.అమ్మానిభాయ్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి పని కల్పించాలి



ఉపాధి సిబ్బందికి సూచనలు చేస్తున్న ఏపీడీ అన్వరాబేగం

పగిడ్యాల: పని కోసం దరఖాస్తు చేసిన ప్రతి కుటుంబానికి ఉపాధి పనులు చూపించి వలస లను నివారించాలని క్లస్టర్ ఏపీడీ అన్వరాబేగం సూచించారు. సోమవారం స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలో సిబ్బందితో పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. కూలీలకు అవసరమైన పనులు గుర్తించి సెల్ఫ్‌లో ఉంచుకుని పరిపాలన అనుమ తులు తీసుకోవాలన్నారు. ఫాంపాండ్స్, పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. నిబం ధనల మేరకు పనులు చేయించాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఓ మద్దిలేటి, టెక్నికల్, ఈసీ, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

ఉమామహేశ్వరాలయంలో భక్తుల పూజలు

కొత్తపల్లి: సంగమేశ్వరం వద్ద ఎగువ పుష్కరఘాట్‌లోని ఉమామహేశ్వరాలయం లో భక్తులు సోమవారం విశేష పూజలు నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. శివలింగానికి కృష్ణాజలాలతో అభిషేకం, రుద్రాభిషేకం, కుంకుమార్చన, పుష్పా ర్చన, మంగళహారతి తదితర పూజలు చేసుకున్నారు. ఎగువ నుంచి శ్రీశైలం జలా శయానికి వరద నీరు వస్తుండడంతో సంగమేశ్వరం వద్ద ఎగువ పుష్కరఘాట్ సమీపంలో 5 అడుగుల మేర నీటి నిల్వలు పెరిగాయి. దీంతో శ్రీశైలం జలాశయం నీటిమట్టం 875 అడుగుల నుంచి 880 అడుగులకు చేరుకుంది.

ఉపాధ్యాయులను నియమించాలి

ఆత్మకూరు: శ్రీశైలం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలకు ఉపాధ్యా యులను నియమించాలని గిరిజన ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా గౌరవాధ్య క్షులు జవహర్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 87 మంది విద్యార్థినులకు ఒకే ఉపాధ్యాయురాలు ఉందని, ఆమె ఒకవైపు హెచ్‌ఎం బాధ్యతలు, మరో వైపు వార్డెన్ బాధ్యతలు చూడాల్సి ఉండటంతో విద్యార్థినులకు బోధనతోపాటు పరీక్షల నిర్వహణ, మూల్యాం కనం, మార్కుల నమోదు క్లిష్టతరంగా మారిందన్నారు. అధికారులు స్పందిం చి పాఠశాలలో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులను నియమించాలని కోరారు.